నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు PAGES : 12

# రైతు బంధు సాయం @13 వేల కోట్లు



12వ సారి పంపిణీకి రంగం సిద్ధం

పెట్టుబడి సాయం పంపిణీకి ఓకే చెప్పిన ఈసీ

ఎల్లుండి నుంచి రైతుల ఖాతాల్లో జమ



పోడు రైతులకు సైతం రైతుబంధు

ఉమ్మడి జిల్లాలో 11లక్షల మందికి లబ్ధి

మూడోసారి అధికారంలోకి వస్తే రూ.16వేలకు పెంపునకు హామీ

రైతాంగంలో హర్షాతిరేకాలు

9



భువనగిరి రోడ్‌షోలో అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

12లో..

# పైళ్ల గెలుపుతోనే మరింత ప్రగతి

**శేఖర్‌రెడ్డి మంచోడు.. భారీ మెజారిటీతో ఆశీర్వదించండి**

కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..

దొంగోడి కరెంట్‌తో ఎవుసం ఎట్ల చేస్తం..?

కాంగ్రెస్ కావాల్నా..? కరెంట్ కావాల్నా ప్రజలే తేల్చుకోవాలి

సీఎం కేసీఆర్ 11సార్లు రైతుబంధు ఇస్తే.. కాంగ్రెస్ 11పైసలు కూడా ఇయ్యలే..

28న అందరికీ రైతు బంధు డబ్బులు

భువనగిరిలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తాం

భువనగిరి రోడ్ షోలో మంత్రి హరీశ్‌రావు

దమ్మున్న నేత శేఖర్ రెడ్డి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

'కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే.. దొంగలా కరెంట్ వస్తుంది. కాలిపోయిన మోటర్లు వస్తాయి. అర్ధరాత్రి పొలాల వద్ద పడిగాపులు గాయాలి.. దొంగోడి కరెంట్‌తో ఎవుసం ఎట్ల చేస్తం..? రిస్క్ వద్దు కారుకే ఓటు గుద్దు' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి మద్దతుగా శనివారం నిర్వహించిన రోడ్ షోకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భువనగిరి ప్రాంతంలో ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పరిశ్రమలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. 'పైళ్ల శేఖర్ రెడ్డి మంచోడు. ఉత్తమ ఎమ్మెల్యే. చీమకు కూడా హాని చేయని వ్యక్తి. ఎక్కడో వ్యాపారాలు చేస్తూ.. ఇక్కడ ఖర్చు పెడుతున్నరు. శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కోరారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*



భువనగిరి బీఆర్‌ఎస్ రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనం



బొమ్మలరామారం మండలం చీకటిమామిడి రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత భిక్షమయ్యగౌడ్

# సునీతమ్మకు 50 వేల మెజారిటీ ఇవ్వండి

**గుట్టలో 100 సీట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల**

గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్, ఐటీ, టూరిజం హబ్

మూడుచింతలపల్లి నుంచి వడపర్తి వరకు డబుల్ రోడ్డు

ఎన్నికల వేళ మోసపోతే గోసపడ్తం..

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

చీకటి మామిడి రోడ్ షోలో మంత్రి హరీశ‌రావు

12లో..

'పదేండ్లలో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం. ఇంకా చేయాల్సింది చాలా ఉన్నది. చెల్లెమ్మ సునీతమ్మను 50 వేల మెజారిటీతో గెలిపించండి. మిగిలిన అభివృద్ధి బాధ్యత నాది' అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తారని ప్రకటించారన్నారు. యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల, నియోజకవర్గంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్, ఐటీ, టూరిజం హబ్ నిర్మించాల్సి ఉన్నదని తెలిపారు. *యాదగిరిగుట్ట, నవంబర్ 25*



బొమ్మలరామారం మండలం చీకటిమామిడిలో బీఆర్‌ఎస్ రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనం

# యాదవుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

ఆర్థిక పురోభివృద్ధికే గొర్రెల యూనిట్ల పంపిణీ

రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ

రైతుబంధు వద్దంటున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి మూర్ఖుడు

గొంగిడి సునీతను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

గుండాల యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్

సీఎం కేసీఆర్ పాలనలో మాంసం ఉత్పత్తిలో అగ్రగామిగా

తెలంగాణ రాజకీయాల్లో చిన్న మరక కూడా లేని వాళ్లం..

దమ్ముంటే రేవంత్‌చర్చకు రావాలి

బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

8లో..